నేటి దినపత్రిక
# సూర్య
సోమవారం
30 అక్టోబర్
2023
పేజీలు 8
గుంటూరు
పల్నాడు

### 50 రోజులు కాదు.. శత దినోత్సవాలు
## జరుపుకుంటారు

- బాబు చేసిన పాపాలు, తప్పులే జైలు పాలు చేశాయి
- పవన్ మన వాడు కాదు... బాబు దగ్గర పనివాడు
- నా పై దాడులకు భయపడేది లేదు : రాష్ట్ర మంత్రి అంబటి

సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్

చంద్రబాబు నాయుడు జైలుకు వెళ్ళటానికి నేనో, వై ఎస్ ఆర్ సిపి నో, ముఖ్యమంత్రి జగనో కారణం కాదని... ఆయన చేసిన పాపాలు, తప్పులే బాబును జైలు పాలు చేశాయని రాష్ట్ర జలవనరుల శాఖా మాత్యులు అంబటి రాంబాబు విమర్శించారు. ఆదివారం మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయం ప్రాంగణంలో జరిగిన "వై ఏపీ నీడ్స్ జగన్" కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షులు నక్క శ్రీనివాసరావు అధ్యక్ష వహించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ 50 రోజులు కాదని కారాగార శత దినోత్సవాలు జరుపుకుంటారని వివరించారు. వ్యవస్థల్ని మిగతా 3వ పేజీలో





# తినాలా.. చావాలా.!!

నిత్యాసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఏ వస్తువు కొనాలన్నా, ఏం తినాలన్నా సగటు ప్రజలు ధరల సెగతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కందిపప్పు, మినప పప్పు, పెసరపప్పు, చింతపండు, వంటి సరుకుల ధరలు ఎగిసి పడుతున్నాయి. వీటితోపాటు నాన్ వెజ్ ఐటమ్ ధరలు భగ్గు మంటున్నాయి. గత రెండు నెలల నుంచి వర్షాలు లేకపోవడంతో కూరగాయల సాగుదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో కూరగాయల తగ్గిపోయి ఉన్న కూరగాయలు మార్కెట్కు చేరేసరికి దద్దరిల్లి రేట్లతో ధరలు మండిపోతున్నాయి. మరి కొద్ది రోజులు ఇలానే ఉంటే సామాన్యులు సరుకులు కొని తినే పరిస్థితి లేదు. గతంతో పోల్చుకుంటే కోడిగుడ్ల ధర కూడా పెరుగుతోంది. ఇలా ఉప్పు, పప్పు, పాల ధరలు ఆకాశాన్ని అంటడంతో వినియోగదారులు కొనుగోలు చేయలేక విలవిలలాడుతున్నారు...

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

- ఏం తినలేం.. ఏం కొనలేం
- మండుతున్న ధరలు
- ఏ వస్తువును తాకిన ధరల సెగ

మన ఏం కొనేటట్టు లేదు.. ఏం తినేటట్టు లేదు ధరలిట్ట మండుతన్నయ్ నాగులో నాగన్న.. నాలు గు దశాబ్దాల కిందటి ఒక సినిమాలోని పాట ప్రధాని నరేంద్రమోడి పాలనలో నేటి నిత్యావసర సరుకుల మార్కెట్కు అతికినట్టు సరిపోయింది. మార్కెట్లో మిగతా 3వ పేజీలో





### కొండవీడు లో పర్యటించిన
## జిల్లా కలెక్టర్

**యడ్లపాడు, మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లాలో పర్యాటక అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి పల్నాడు అడ్వెంచర్ పేరుతో శనివారం సాయంత్రం కొండవీడు కోటను సందర్శించి కుటుంబ సభ్యులతో కలిసి క్యాంప్ఫైర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రి బస అనంతరం ఆదివారం కొండవీడుకోటలోపర్యటించి పలు అడ్వెంచర్ కార్యక్రమాలను నిర్వహించేందుకు చర్యలు చేపట్టారు.అనంతరం ఆదివారం ఉదయం సాహస యాత్రలో భాగంగా కుటుంబ సభ్యులతో కలిసి ట్రెక్కింగ్ నిర్వహించారు. అక్కడ ఏర్పాటు చేసిన జలవిహార్ లో భాగంగా ప్రయోగాత్మకంగా బోట్ నడిపి బోట్ షికారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి రామచంద్రరావు, అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### రానున్నవి కీలక ఎన్నికలు
## సమన్వయంతో సాగాలి నేతలు

- గుంటూరు పశ్చిమ నేతలకు ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి కర్తవ్యబోధ
- టీడీపీ హయాంలో గుంటల మయమైన గుంటూరు తీర



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

రాష్ట్రంలోనే ఒక మోడల్ నియోజకవర్గంలా గుంటూరు పశ్చిమ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పూర్తి సమన్వయంతో ముందుకు సాగాలని ప్రభుత్వ విప్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. అందుకోసం పదవులను పెత్తనం చేసేందుకు కాక బాధ్యతగా పనులు పంచుకుని, పార్టీని మరింత బలోపేతం చేయడానికి ఒక సాధనంలా ఉపకరించుకోవాలని ఆయన హితవు పలికారు. 2024లో జరుగనున్నవి కీలక ఎన్నికలని గుర్తెరిగి గ్రూపు రాజకీయాలకు దూరంగా మసలుకోవాలని కర్తవ్య బోధ చేశారు. బృందావన్‌గార్డెన్స్‌లోని ప్రభుత్వ విప్ క్యాంపు కార్యాలయంలో ఆదివారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని క్లస్టర్స్, జగనన్న క్లస్టర్ సారథుల(జేసీఎస్) సమావేశం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే మద్దాళి గిరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలోనే గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి ఒక ప్రత్యేకమైన స్థానం ఉందని తెలిపారు. పలువురు మిగతా 3వ పేజీలో

## ఉచిత "అన్నమయ్యసంకీర్తన" శిక్షణ



తెనాలి మేజర్ న్యూస్ : తెనాలిలో ఆదివారం సాయంత్రం'4'గంటలనుండి 6:30గంటల వరకుకొండపివసుంధరగారి ఆధ్వర్యంలో బోస్ రోడ్ లోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంప్రాంగణంలో గలశ్రీరమా సహితసత్య నారాయణ స్వామివారిమండపంనందు అన్నమయ్యసంకీర్తనఉచిత శిక్షణతరగతులు నిర్వహించారు. ఈ శిక్షణకార్యక్రమంలో చిన్నారులుఅందేతన్మయి, సాయిఅజిత్, నంబూరువినతి, మారాలలిత కుమారి, మాజేటివాసవి, కె. అన్నపూర్ణ, లక్కరాజుకనకదుర్గ, అందెరాజేశ్వరి, మొత్తం35మంది సభ్యులు అన్నమయ్య సంకీర్తనలునేర్చుకుంటున్నారు. ఈ కార్యక్రమంకేవలం అన్నమయ్యసంకీర్తనప్రచార నిమిత్తంచేస్తున్నామని, మరియు పట్టణంలోఉన్నఆసక్తి కలిగినవారుఅన్నమయ్య సంకీర్తనలు నేర్చుకోవలసినదిగా కన్వీనర్ కొండపిశ్రీనివాసరావు, సభ్యులు అందెబాల చంద్రమౌళి, సూరా బత్తునికేశవరావు తెలియజేశారు.

## మహిళా సాధకులను సన్మానించిన మానవత



తెనాలి, మేజర్ న్యూస్ : తెనాలిలోని మానవతస్వచ్ఛంద సేవా సంస్థ.ఆదివారం %ుూచీ% డిగ్రీ కాలేజీ లో సంస్థ చైర్మన్ కొలసాని రాంచంద్ అధ్యక్షత జరిన సమావేశంలో వివిధ రంగాలలో ఎనలేని సేవలు అందిస్తున్న 5 గురు మహిళమూర్తులకి సన్మానం చేసారు. సన్మానం అందుకున్న వారిలోవైద్య మరియు సామజిక రంగంలో Dr.శారద సంఘ సేవలో A. రాజేశ్వరి, Rtd ప్రిన్సిపాల్ క్లాసికల్ నృత్యంలో వెంకట లక్ష్మి , బాలత్రిపుర సుందరి గార్లకు! వృథులకు సేవచేసినందలకు కూరపాటి కళ్యాణిలకు సన్మానిచటం జరిగింది. మానవత రీజనల్ ఛైర్మన్ కొత్త సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మానవత వినూత్నంగా చేపడుతున్న సేవా కార్యక్రమాలను వివరించారు కార్యక్రమంలో మానవత సెక్రటరీ తన్నీరు శ్రీనివాసబాబు, కోశాధికారి పి.వెంకట్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు . ఓంకార్ ప్రసాద్, M సత్యనారాయణ, జి నాగేశ్వరరావు, శ్రాఘవరెడ్డి, దినేష్ కుమార్ మరియు మానవత సభ్యులు పాల్గొన్నారు.

## కన్నతల్లి కర్కశత్వంపై స్పందించిన బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు పద్మావతి



మాచర్ల, మేజర్ న్యూస్: అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడనే అక్కసుతో మాచర్ల కు చెందిన ఓ మహిళ కన్న కొడుకుని చిత్రహింసలు పెడుతున్నట్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోను చూసి బాలల హక్కుల కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి చలించి పోయారు. ఆ వీడియోలో కన్న కొడుకును చంపేందుకు బలవంతంగా తలను నీళ్లలో ముంచి కర్కశంగా వ్యవహరించిన తీరు కన్నీరు తెప్పించిందన్నారు. అలా వ్యవహరించిన తల్లి వెంకటరమణ, ఆమెకు సహకరించిన ప్రియుడు రాజేష్ ల పై ఐపిసి సెక్షన్లతో పాటు బాలల న్యాయ రక్షణ సంరక్షణ చట్టం 2015 ప్రకారం తక్షణమే కేసు నమోదు చేసి విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీ సు శాఖను ఆదేశించినట్లు తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అలాంటి తల్లిపై కఠిన శిక్షలు అమలయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని బాలల హక్కుల పరిరక్షణకు క్షేత్ర స్థాయిలో అన్ని ప్రభుత్వ శాఖలు పని చేస్తున్నాయని, బాధిత బాలలకు రక్షణ కల్పిస్తామని ఆమె తెలిపారు. ఈ విషయంపై పల్నాడు జిల్లా కలెక్టర్‌తో పాటు సంబంధిత అధికారులతో చర్చించినట్లు ఆమె పేర్కొన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

## వేతన సవరణ సంఘంతో చర్చించేందుకు ఉద్యోగసంఘాలను ఆహ్వానించాలి : చాంద్ బాషా




గుంటూరు, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా కార్యాలయం లో జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా ఆదివా రం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా చాంద్ బాష మాట్లాడుతూ ఉద్యోగులకు పిఆర్సి 1.7. 2023 వేతన సవరణ సంఘం) అమలు చేసేందుకు ప్రభుత్వం ఉద్యోగ సంఘాల నాయకులతో చర్చలు జరపాలని చాందు భాషా కోరారు. పి ఆర్ సి -2023 అమలు చేయని పక్షంలో ఐఆర్ (ఇంటీరియర్ రిలీఫ్) ఇచ్చే విధంగా ఉద్యోగ సంఘాల నేతలతో సమావేశం ఏర్పాటు చేసి ఐ.ఆర్ ను ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా, జిల్లా ఉపాధ్యక్షులు శ్యామ్ హుస్సేన్ ఖాన్, సంయుక్త కార్యదర్శి జి.శ్రీనివాస రావు, నగరశాఖ అధ్యక్షులు వై.నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తున్న సీఎం జగన్

**మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహ ఆవిష్కరణ సభలో ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ప్రశంస**

**వెన్నుపోటు రాజకీయాలకు కాలం చెల్లింది**

**అధికారం కోసం చేతులు కలుపుతున్నారు**

**నియోజకవర్గ అభివృద్ధికి కులాలు మతాల రహితంగా పనిచేస్తా**





పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని వెనుక బడిన తరగతుల అభ్యున్నతికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మహాత్మ జ్యోతిరావు పూలే, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, భారతరత్న బాబు జగజీవన్ రామ్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తున్నారని పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ప్రశంసంచారు. సామాజిక తత్వవేత్త, కుల వ్యవస్థ నిర్మూలన వాది, బహుజన ఉద్యమకారుడు మహాత్మ జ్యోతిరావు గోవిందరావు పూలే విగ్రహ ఆవిష్కరణ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సభకు రాష్ట్ర మాల మహాసభ అధ్యక్షుడు మల్లెల వెంకట్రావు అధ్యక్షత వహించారు. సభలో ఎమ్మెల్యే న్యూ సీఎం మాట్లాడుతూ రాష్ట్రంలో వెన్ను పోటు రాజకీయాలకు కాలం చెల్లిందని.. ఇకముందు అవి పని చేయవని స్పష్టం చేశారు. ప్రతిపక్ష నాయకులు దురుద్దేశంతో కేవలం అధికార దాహంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పై బురదజల్లే రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ప్రతిపక్షాలు అధికారం కోసం వెంపర్లాడుతూ ఇతర రాజకీయ పార్టీలతో చేతులు కలుపుతున్నారని ఆయన దుయ్యబట్టారు. కులాలు, మతాలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. సమాజ అభివృద్ధి విద్య తోనే సాధ్యపడుతుందని గ్రహించిన జ్యోతిరావు పూలే ,సావిత్రిబాయి పూలే కుటుంబ సభ్యులు సమాజ నిర్దేశకులుగా విద్య రంగానికి అభివృద్ధి చేశారన్నారు. వెనుకబడిన తరగతుల స్థితిగతుల మార్పుతోనే భారతదేశ అభివృద్ధి జరుగుతుందని దృఢంగా జ్యోతిరావు పూలే విశ్వసించారు అన్నారు. రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా బీసీలు అభివృద్ధి సాధించినప్పుడు వెనుకబాటుతనం దూరం అవుతుందని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రగాఢ విశ్వాసం అన్నారు. ఆ దిశగా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్న ఘనత సీఎం జగన్ కే దక్కుతుందన్నారు. గత పాలకులు వాగ్దానాలకే పరిమితం చేశారని విమర్శించారు. రాష్ట్రంలోని బీసీ వర్గాలను అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నిరంతరం ఆ దిశగా సంక్షేమ పథకాలు రూపొందిస్తూ ముందుకు పోతున్నారన్నారు. పొన్నూరు నడిబొడ్డులో విగ్రహాన్ని ఆవిష్కరించడానికి కృషి చేసిన కమిటీ నిర్వాహకులకు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ప్రత్యేకంగా అభినందించారు. సభలో విశిష్ట అతిథిగా పాల్గొన్న రాజ్యసభ సభ్యులు, మాజీమంత్రి మోపిదేవి వెంకటరమణ రావు మాట్లాడుతూ ప్రతి పౌరుడు సమాజంలో గౌరవ మర్యాదలతో విరాజిల్లటానికి విద్య ఇంధనంగా పనిచేస్తుందని అప్పట్లోనే దృఢవిశ్వాసంతో మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే దంపతులు విద్యాభ్యాసానికి శ్రీకారం చుట్టారన్నారు. ప్రపంచంలోనే ఎక్కడలేని విధంగా మహాత్మ జ్యోతిరావు పూలే, బిఆర్ అంబేద్కర్ నడిచిన మార్గంలో అభినవ సంఘసంస్కర్త ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పయనిస్తూ సామాజిక సాధికారత సాధిస్తున్నారని ఆయన కితాబిచ్చారు. ప్రభుత్వ సహకారంతో వెనుకబాటుతనం వీడి బిసి వర్గాలు అభివృద్ధి చెందిన నాడే వారికి అందించే ఘనమైన నివాళి అన్నారు. అంతకు ముందు మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య , మాజీ కేంద్రమంత్రి డాక్టర్ ఉమా రెడ్డి వెంకటేశ్వర్లు, రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావు ఆవిష్కరించారు. సభలో గౌరవ అతిథిగా పాల్గొన్న డాక్టర్ ఉమ్మ రెడ్డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో స్త్రీలకు మనోభావాలు, కోర్కెలు నెరవేర్చాలని ఆలోచన ఉండాలని పొందుపరిచారన్నారు . ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దమ్ము ,ధైర్యంతో బీసీ వర్గాల సంక్షేమానికి సాహసోపేత నిర్ణయాలు తీసుకున్న ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. కుల, జన గణన ద్వారానే సమాజంలో పెను మార్పులు జరుగుతాయి అన్నారు. సమాజ శ్రేయస్సు అభివృద్ధిని



దృష్టిలో పెట్టుకుని పదవులు కట్టబెడుతున్న సీఎం జగన్ ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఎమ్మెల్యే వెంకట రోశయ్య నియోజకవర్గ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని ఆ దిశగా ముందుకు పోతున్నారన్నారు. కొంతమంది ప్రతిపక్ష నాయకులు ఓర్వలేక అభివృద్ధిని అడ్డుకోవడం అవివేకమన్నారు. పొన్నూరులో ఆటోనగర్ ఏర్పాటుకు కృషి జరుగుతుందన్నారు. సమాజంలో ప్రోగ్రెసివ్ పాలిటిక్స్ అవసరమని, దుర్మార్గులకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. ఇరిగేషన్ శాఖ మంత్రి అంబటి రాంబాబు పై దాడిని సభ ముఖంగా డాక్టర్ ఉమా రెడ్డి వెంకటేశ్వర్లు తీవ్రంగా ఖండించారు. వైసిపి బీసీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ సామాజిక వివక్షతకు గురైన వర్గాలకు మార్గాన్ని అన్వేషించిన మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు. అజ్ఞానం పోగొట్టుకున్న నాడే విజ్ఞానవంతులుగా ఎదుగుతారన్నారు సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే దంపతులు తుది శ్వాస వరకు పోరాడాలన్నారు. వారి అడుగుజాడల్లో పండించిన నాడే మనం వారికి అర్పించే ఘనమైన నివాళి అన్నారు. అనంతరం సభలో పాల్గొన్న అతిథులను మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహ కమిటీ సభ్యులు దుశాల్వాలు,పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సభలో విగ్రహ నిర్మాణదాత, ముదిరాజ్ ఐక్య మహాసభ వ్యవస్థాపకులు మా కాని రమేష్ బాబు, బీసీ నాయకులు కొల్లేరు శ్రీనివాసరావు, స్టేట్ మైనార్టీ కమిషన్ సభ్యులు షేక్ సైఫుల్ల, ఏఎంసీ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు బొద్దులూరి రంగారావు, స్టేట్ ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ దాసరి నారాయణరావు, మాజీ కౌన్సిలర్ అనిలాకుమారి, వైసిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు పెరికల కృష్ణమోహన్, బీసీ నాయకులు కోటేశ్వరరావు, ఎస్టి నాయకులు డి గోపి, అంబటి వెంకటేశ్వరరావు, రజక సంఘం నాయకులు ఆలూరు శ్రీనివాసరావు, అశోక్ కుమార్, అవ్వరు వెంకటేశ్వరరావు, జి డి సి ఎం ఎస్ డైరెక్టర్ కుర్ర పాములు, స్టేట్ పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ కటారి వెంకటరమణ బిసి వైసీపీ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జనసైనికుల పోరాటమే రాష్ట్రానికి శ్రీరామరక్ష

### జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో



ప్రస్తుతం రాష్ట్రంలో వైసీపీ కొనసాగిస్తున్న రాక్షసపాలన నుంచి ప్రజల్ని రక్షించుకునేందుకు జనసైనికులు చేస్తున్న పోరాటమే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు కొణిదెల నాగేంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా 22 వ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ షర్ఫుద్దీన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక శ్రీనివాసరవుతోటలోని గాజు గ్లాసు దిమ్మె వద్ద బాణాసంచా కాల్చి , కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మెగాఫ్యామిలీ అభిమానులందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చి వారిని సమాజ సేవకులుగా మార్చిన ఘనత నాగేంద్రబాబుదే అని కొనియాడారు. సినీ రంగంలో అన్న చిరంజీవికి లక్ష్మణుడిలా, రాజకీయ రంగంలో తమ్ముడు పవన్ కళ్యాణ్ కు బలరాముడిలా అండగా నాగేంద్రబాబు నిలుస్తున్నారన్నారు. జనసైనికులకు ఎప్పటికప్పుడు సూచనలు ఇస్తూ వారిని రాజకీయ యుద్ధరంగంలో కార్యోన్ముఖులుగా తీర్చిదిద్దటంలో నాగబాబు పాత్ర స్ఫూర్తి దాయకమని ఆళ్ళ హరి అన్నారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి బండారు రవీంద్ర, మెహబూబ్ బాషా, డివిజన్ అధ్యక్షులు గడ్డం రోశయ్య, కొలసాని బాలకృష్ణ, యమ్ సునీల్, కోలా అంజి, కోనేటి ప్రసాద్, వడ్డె సుబ్బారావు, బాలు, సాధిక్, బాలాజీ, అలా కాసులు, రేవంత్, మారాసు అన్వేష్, తాడికొండ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## రానున్నవి కీలక ఎన్నికలు సమన్వయంతో సాగాలి నేతలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రజా ప్రతినిధులతో పాటు, రాష్ట్ర స్థాయి పార్టీ నేతలు, నామినేటెడ్ పదవులు పొందిన వారెందరో ఈ నియోజకవర్గం నుంచే ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నియోజకవర్గం గెలుపు – రాష్ట్రానికి మలుపు అన్న రీతిలో ప్రతి ఒక్కరూ పూర్తి అంకితభావంతో అందరినీ ఆదరణపూర్వకంగా కలుపుకుపోవాలన్నారు. పార్టీ నిర్దేశించిన మేరకు అందరిదీ ఒకటే మాట – ఒకటే బాటగా క్షేత్రస్థాయిలో ముందుకు సాగాలని లేళ్ళ అప్పిరెడ్డి కోరారు. ప్రత్యేకించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పార్టీ అన్న వాస్తవాన్ని ముందుగా అందరూ గుర్తెరగాలని లేళ్ళ అప్పిరెడ్డి సూచించారు. తమ పార్టీలో న్యాయం జరగడంలో ఆలశ్యం అవుతుందేమో కానీ... ఎవరికీ అన్యాయం మాత్రం జరగదన్న సంగతి అందరికీ తెలిసిందేనని ఆయన వ్యాఖ్యానించారు. వైయస్ జగన్ నేతృత్వంలోని తమ ప్రభుత్వం ప్రజా క్షేమానికి ఎంత విలువ ఇస్తుందో... వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కూడా కార్యకర్తల సంక్షేమానికి అంతే స్థాయిలో పెద్ద పీట వేస్తుందన్న నమ్మకం, విశ్వాసం ప్రతి ఒక్కరిలో కల్పించేలా పనితీరుమెరుగుపరుచుకోవాలని కోరారు. ఎప్పటికప్పుడు కార్యకర్తలతో కోఆర్డినేషన్ చేసుకోవాలన్నారు. పని చేసే సమయంలో చిన్న చిన్న లోపాలేమైనా ఉంటే వాటిని ఎమ్మెల్యే మద్దాళి గిరి, తన దృష్టికి తెచ్చి వెంటనే పరిష్కరించుకోవాలని తెలిపారు. రెండో ఆలోచనకు తావు లేకుండా బలహీనతలు అధిగమించి, అన్ని వర్గాలను ఒక్క తాటిపైకి తెచ్చి గుంటూరు పశ్చిమను సునాయాసంగా గెలుపుతీరానికి చేర్చాలని లేళ్ళ అప్పిరెడ్డి పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే మద్దాళి గిరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఇచ్చిన ప్రోత్సాహం, స్థానిక కీలక నేతల సహకారంతో పశ్చిమ నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో పరుగులు పెట్టించడంలో తాను సఫలీకృతం అయినట్లు వెల్లడించారు. ఇప్పటికే అనేక అభివృద్ధి పనులు పూర్తవగా.. ఇంకా బోలెడు పనులు నియోజకవర్గమంతటా జరుగుతున్నట్లు ఆయన చెప్పారు. అవి కూడా పూర్తయితే తన నియోజకవర్గం నందనవనంలా మారుతుందనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. టీడీపీ హయాంలో గుంటల మయంగా ఉన్న తీరును, ప్రస్తుతం జరుగుతున్న ప్రగతి పనుల హోరును స్థానిక ప్రజలకు సంపూర్ణ అవగాహన కలిగించే రీతిలో మనమంతా కలిసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం చేసిన మంచిని వివరించే ప్రక్రియలో క్లస్టర్ అధ్యక్షులు, జేసీఎస్‌లే ముఖ్య భూమిక వహించాల్సి ఉంటుందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఎప్పటికప్పుడు తమతో సమన్వయం చేసుకుంటూ సమిష్టిగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే మద్దాళి గిరి కోరారు. సమావేశంలో జీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు (లాలుపురం రాము), గుంటూరు పశ్చిమ పరిధిలోని క్లస్టర్ అధ్యక్షులు బందా రవీంద్రనాథ్, బత్తుల దేవానంద్, నూనె ఉమామహేశ్వరరెడ్డి, గుడిపాటి భాస్కర్, బైరెడ్డి రంగారెడ్డి, జగనన్న క్లస్టర్ సారథులు ఉడతా కృష్ణ, సురసాని వెంకటరెడ్డి, గేదెల రమేష్, బాబూఖాన్, ఇన్నారెడ్డి పాల్గొన్నారు.

# గోవుల పరిరక్షణ షెడ్ త్వరితగతిన పూర్తి చేయాలి



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలో వీధుల వెంట తిరిగే గోవులకు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న బందెల దొడ్డి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆదివారం గోవుల పరిరక్షణలో భాగంగా, గోవులకు ప్రత్యేకంగా (నగర పాలక సంస్థ, గోవుల దొడ్డి) షెడ్డు నిర్మించుటకు నల్లపాడు లోని వెంగళాయపాలెం నందు గోసేవ రంక్షులతో కలిసి మేయర్ శంకుస్తాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, గుంటూరు నగరంలో వీధుల వెంట తిరిగే ఆవులు అధికంగా ఉన్నాయని, వాటి కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలియచేశారు. ఆవుల కారణంగా నగరంలోని పలు ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని, వాహనాలకు అడ్డు వచ్చి ప్రమాదాలకు గురియగుటయే కాక, రోడ్లపై తినకూడని పదార్థాలు తిని ఆనారోగ్యాల పాలవుతున్నా యన్నారు. ఆవులను పరిరక్షిం చాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, వాటి కోసం ప్రత్యేకంగా నగరంలో నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నల్లపాడు నందలి వెంగళాయ పాలెం నందు సుమారు 50 లక్షల రూపాయలతో షెడ్డు ఏర్పాటు చేయుటకు శంకుస్థాపన చేయుట జరిగిందన్నారు. రోడ్లపై తిరుగు ఆవులను షెడ్డు నకు తరలించి వాటి పరిరక్షణకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆవుల షెడ్ ఏర్పాటు చేసే ప్రాంతంలో స్థానిక ప్రజలు వాటి సంరక్షణకు శ్రద్ధ చూపే వారై ఉండాలని, గుంటూరు ప్రొటెస్టింగ్ బర్డ్స్ అండ్ యానిమల్స్ అసోసియేషన్ సభ్యులు ఆవుల సంరక్షణకు సహాయ సహకారాలు అందించుట ఎంతో సంతోషంగా ఉందన్నారు. షెడ్డు నిర్మాణ పనులు త్వరితగతిన ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవాలని, అలాగే ఇంజనీరింగ్ అధికారులు నిర్మాణ పనులను ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జి.డి.సి.సి బ్యాంకు ఛైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు, కార్పొరేటర్లు చల్లా రాజ్యలక్ష్మి,ఈచంపాటి వెంకట కృష్ణ,సాదు ఉమామహేశ్వరి రాజేష్,గుంటూరు ప్రొటెస్టింగ్ బర్డ్స్ అండ్ యానిమల్స్ అసోసియేషన్ సభ్యులు ప్రదీప్ జైన్, నిఖిల్ జైన్, సురేష్ జైన్,రామకృష్ణ, దర్శన్, యశ్వంత్,మహావీర్, అశోక్, భరత్, అనిల్, రాజు, ఈ.ఈ కొండా రెడ్డి, డి.ఈ.ఈ కళ్యాన్ రావు ఇతర ఇంజనీరింగ్ మరియు ప్రజారోగ్య అధికారులు, వై.యస్.ఆర్.సి.పి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## 50 రోజులు కాదు.. శత దినోత్సవాలు జరుపుకుంటారు

(మొదటి పేజీ తరువాయి)

మేనేజ్ చేసి బాబును జైల్లో ఉంచామని ఆరోపిస్తున్నారని, ఇప్పటిదాకా వ్యవస్థలను మేనేజ్ చేసింది మేము కాదనే సంగతి గుర్తు పెట్టుకోవాలన్నారు. మీ పిన్నమ్మను తీసుకొని అమిత్ షా కాళ్లు పట్టుకుని లోకేష్ ..నువ్వు ఏం మ్యానేజ్ చేయాలనుకున్నావో ప్రజలకు తెలుసన్నారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ చేతులెత్తేసిందని, రాబోయే ఎన్నికల తర్వాత ఆంధ్రప్రదేశ్లో కూడా చేతులెత్తేస్తుందని, చివర గడియల్లో ఆ పార్టీ ఉందని స్పష్టం చేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుని, మాట తప్పకుండా, మడం తిప్పకుండా, పారదర్శకంగా సంక్షేమ పాలన అందిస్తున్న జగన్ ను తట్టుకోలేక, ఆయన ముందు నిలబడే శక్తి లేక, ఆయనకు అండగా నిలిచిన నాపై ప్రస్టేషన్ తో దాడులు చేస్తున్నారని .. మంత్రి నిప్పులు చెరిగారు. ఒక సామాజిక వర్గం వారే నా పైన దాడి చేస్తున్నారని, మీ దాడులకు భయపడేది లేదని, వైఎస్ఆర్సిపి కోసం ఎంత దూరమైనా వెళ్తానన్నారు. పవన్ కళ్యాణ్ మావాడు, మావాడు అని మా కులం వాళ్లంతా, కాపు సామాజిక వర్గమంతా అనుకుంటున్నారని పవన్ మనవాడు కాదని.... చంద్రబాబు నాయుడు దగ్గర పనివాడని గుర్తు పెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి పూర్వ శాసనసభ్యులు యర్రం వెంకటేశ్వర రెడ్డి గుంటూరు మిర్చి యార్డ్ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, ఎంపీపీ మారరు పద్మ, జెడ్పిటిసి సభ్యురాలు సిరిగిరి చంద్రకళ, ఏఎంసీ చైర్మన్ పెండెం బాబురావు, మండల నాయకులు ఎం జె ఆర్ లింగారెడ్డి , సిరిగిరి గోపాలరావు, జె సి ఎస్ ఇంచార్జ్ రెండెద్దుల వెంకటేశ్వర రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, క్రియాశీల కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

# తినాలా..చావాలా.!!

(మొదటి పేజీ తరువాయి)

వంట నూనెలు, మటన్ గుడ్లు ఒకటేమిటేమిటి ఏ వస్తువును ముట్టుకున్నా ధరలు సెగలు కక్కుతున్నాయి. నిరుపేద మధ్య తరగతి కుటుంబాలు నిత్యావసర సరుకులు కొనలేక అర్థాకలితో అలమటించాల్సిన పరిస్థితులు పుట్టుకొస్తున్నాయి. మార్కెట్‌లో మండిపోతున్న ధరల కారణంగా పాలు, పప్పు, గుడ్లు, మాంసం వంటి పౌష్టికాహారాన్ని అందించే సరుకులు కొనలేక నిరుపేద కుటుంబాలకు చెందిన ప్రజలు పోషకాహార లోపాలతో బక్కచిక్కిపోతున్నట్టు జాతీయ ఆరోగ్య సంస్థ సర్వే లు వెల్లడిస్తున్నాయి. ఒక వైపు చైనా జనాభాను దాటేశామని , ప్రపంచంలో భారత్ అతిపెద్ద జనాభా ఉన్నదేశంగా అవతరించిందని చంకలు గుద్దుకుంటున్న మోడీ మరోవైపు మాల్ దేశంలో బారిన పడుతున్న 65శాతం జనాభా గురించి పట్టించుకోవటం లేదన్న విమర్శలువెల్లువెత్తుతున్నాయి. కేంద్రంలో ప్రధాని పగ్గాలు చేపట్టేనాటికి, ఇప్పటికి సరుకుల ధరలు చూస్తే 50 నుంచి75శాతానికి పెరిగిపోయాయి. కొన్ని రకాల ధర లు వంద శాతం పెరిగాయి. మరికొన్ని వందశాతం దాటేశాయి. చాయ్ వాలా ప్రధాని అయితే సామాన్యుల కష్టాలు తొలగి పోతాయన్న భారతీయ జనతాపార్టీ పెద్దలు ఎన్నికల సభల్లో ప్రజలకు కల్పించిన భ్రమలు క్రమేపి తొలగిపోతున్నాయి. నింగిలోకి రాకెట్‌లో దూసుకుపోతున్న నిత్యవసర సరుకుల ధరల పెరుగుదల ప్రధాని మోడి అచ్చేదిన్ ప్రకటనల డొల్లతనాన్నిబయటపెడుతున్నాయి. అన్ని వర్గాల ప్రజలకు నిత్యావసరంగా ఉన్న వంటగ్యాస్



2014లో రూ.399ఉండగా నేడు ఇది రూ.1050కు పెరిగిపోయింది. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల మంటపుట్టిస్తున్నాయి. 2014లో రూ.27ఉన్న కిలో బియ్యం నేడు రూ.52పైగానే ఉంది. వంటనూనెలు రూ.83నుంచి రూ.120కి చేరాయి. గోధుమ పిండి కిలో రూ.22నుంచి రూ.60కు పెరిగిపోయింది. చక్కెర కిలో రూ.24నుంచి రూ.55కు చేరింది. చింతపండు రూ.40నుంచి రూ120కి చేరింది. శనగపప్పు రూ.24నుంచి రూ.69కి, మినపప్పు రూ.32నుంచి సెంచరీ దాటేసింది. కందిపప్పు రూ.50నుంచి రూ.180కి ఎగబాకింది. బెల్లం అల్లంగా మారింది. నాణ్యతను బట్టి కిలో రూ.60పైగానే పలుకుతోంది. టీ పొడి ధరలు చుక్కలు తాకుతున్నాయి. ప్రకటనలతో ఊరించే పలు టీ బ్రాండ్ల టీపోడి అరకిలో ప్యాకెట్ధరరూ.280నుంచి రూ. 380వరకూ విక్రయిస్తున్నారు. 2014లో లీటరు పాలధర రూ.38నుంచి నేడు రూ.7కి చేరుకుంది. పసిపిల్లలకు పౌష్టికాహారంగా ఉపయోడపడుతున్న పాలు, పెరుగు తదితరపాల ఉత్పత్తుల ధరలు నిరుపేదలకు అందనంతగా పెరుగుతున్నాయి. పెరుగు మాట ఎలా ఉన్నా ఈ వర్గాల ప్రజలు మజ్జిగ సైతం గ్లాసుల నుంచి చెంచాలతో వేసుకునే పరిస్థితులు ఉన్నట్టు చెబుతున్నారు. ఉడుకుతున్న మాంసం ధరలు ప్రోటీన్లతోదేహధారుఢ్యతను పెంపొందించి శరీరానికి శక్తినిచ్చే మాంసం వినియోగం నిరుపేద కుటుంబాల్లో రానురాను తగ్గిపోంతోంది. అందుకు వీటి ధరల పెరుగుదలే కారణంగా చెబుతున్నారు. 2014నాటికి కిలో మటన్ రూ.300ఉండగా ఇది నేడు రూ.900కు చేరింది. మటన్ ధరల్లో పెరుగుదలే తప్ప తగ్గిన దాఖలాలు లేవంటున్నారు. చికెన్ ధరలు కూడా భారంగా మారుతున్నాయి. కిలో రూ.100లోపు ఉన్న చికెన్ నేడు రెండు వందలకు పెరిగిపోయింది. గుడ్లు సైతం అదేబాటలో ఉన్నాయి. రెండు రూపాయలు ఉన్న గుడ్డు నేడు నాలుగు రూపాయాలకు పెరిగిపోయింది. రిటైల్‌లో గుడ్డు రూ.5కు చేరింది.

**వినోదము బరువే:**

పగలంతా శ్రమించే దినసరి కార్మికులు, దినసరి కూలీలు వ్యవసాయ కార్మిక కుటుంబాలకు కాస్త మనసుకు ఉల్లాసం నింపే వినోదం కూడా బరువుగా మారింది. పేదల ఇల్లలో టీవిలు ఉన్నప్పటికీ వాటిని అలంకార ప్రాయంగా పెట్టుకోవాల్సి వస్తోంది. ఛానళ్ల ధరలు కూడా పేద కుటుంబాలకు అందుబాటులో లేకుండా పెరుగుతున్నాయి. ఏటా చానళ్ల ప్రసారం కోసం సగటున రూ.3000 భరించేందుకు పేద కుటుంబాలుజంకాల్సివస్తోంది. నిత్యావసర ధరల పెరుగుదలలో కడుపు నిండా తిండి కరువై , సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులకు తిరుగుతున్నారు.

# అనిగ్రేస్ వృద్ధాశ్రమంలో అన్నదానం



గురజాల, మేజర్ న్యూస్ : బార్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ జానీ భాషా జన్మదినం సందర్భంగా పట్టణంలోని అనిగ్రేస్ వృద్ధాశ్రమంలో ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బి.సుందర జ్ఞానమ్మ, సంయుక్త కార్యదర్శి కత్తి చలమరాజు, చీతిరాల కోటేశ్వరరావు, న్యాయవాది గుమస్తాలాధ్యక్షుడు కర్ర గిరిబాబు, అనిగ్రేస్ వృద్ధాశ్రమ వ్యవస్థాపక అధ్యక్షుడు చింతకాయల యేసయ్య, గాంధీ, చందు అజార్ సలీంభాషా, పిచ్చయ్య, శేఖర్ విద్యాసాగర్ తదితరులు పాల్గొని జన్మదిన కేక్ ను కట్ చేశారు.

# ఫ్రీజర్ బాక్స్ వితరణ




యడ్లపాడు,మేజర్ న్యూస్: మండల కేంద్రమైన యడ్లపాడుకు చెందిన తుర్లపాటి చిన భోగిలింగాచారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు సాధన సేవా సంస్థ సహకారంతో రూ.70 వేల విలువైన మృతదేహం ఉంచే ఫ్రీజర్ బాక్స్ వితరణ చేశారు. ఫ్రీజర్ అవసరమైన వారికి అన్నివేళలా అందుబాటులో ఉండే సౌకర్యార్థం యడ్లపాడు లోని భూషయ్య మెమోరియల్ నర్సింగ్ హోమ్ యాజమాన్యానికి అప్పగించారు. కులమతాలకు అతీతంగా ఎవరైనా ఫ్రీజర్ ను ఉచితంగా వినియోగించుకోవచ్చని సాధన సేవ సంస్థ నిర్వాహకులు కేతా రామబ్రహ్మం తెలిపారు. ఫ్రీజర్ అవసరమైన వారు 99083 99169, 9908056033 సెల్ నంబర్లు లేదా నేరుగా ఆసుపత్రి సిబ్బందిని సంప్రదించాలన్నారు.

## సింహ గర్జనకు తరలి వెళ్లిన దూదేకులు




మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: ఆదివారం గుంటూరు లో జరిగే నూర్ బాషా దూదేకుల ముస్లిం సింహ గర్జన కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ నూర్ భాషా ముస్లిం సంక్షేమ సంఘం మాచర్ల ఆధ్వర్యంలో నియోజకవర్గం నుంచి వేలాది మంది నూర్ బాషా సోదరులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా అధ్యక్షులు జానీ భాష, మాచర్ల నియోజకవర్గ అధ్యక్షులు సైద్ మస్తాన్ మీడియాతో మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం అన్ని రాజకీయ పార్టీలు నూర్ భాషా దూదేకుల ముస్లిం కులస్తుల వారికి చట్టసభలలో తగిన ప్రాధాన్యత కల్పించాలని, అధికారంలో భాగస్వామ్యం ఇవ్వాలని మైనార్టీ పదవులలో వర్గీకరణ, దామాషా ప్రకారం దూదేకుల పదవులు మరియు బడ్జెట్ తప్పనిసరిగా ఇవ్వాలని ఏ రాజకీయ పార్టీ అయితే నూర్ భాషా దూదేకుల ముస్లిం కులస్తులకు చట్టసభలలో అవకాశం కల్పిస్తుందో ఆ పార్టీకి సంపూర్ణ మద్దతు ఇస్తామని తెలిపారు. మాచర్ల పట్టణం మాచర్ల మండలం, కారంపూడి, దుర్గి, రెంటచింతల, వెల్దుర్తి, నుండి సుమారు 100 వాహనాలలో ఆంధ్ర ముస్లిం కాలేజ్, పొన్నూరు రోడ్డు గుంటూరు నందు జరుగు దూదేకుల ముస్లిం సింహ గర్జన కార్యక్రమానికి ర్యాలీగా బయలుదేరారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఆర్గనైజర్, బాదన్ భాయ్, పల్నాడు టీవీ జానీ, న్యూ స్టార్ వలీ, షఫీ,సుభాని, యాసిన్, జబ్బార్ మాష్టర్, నాయబ్ హుస్సేన్, పీర్ సాహెబ్,చాంద్ బాషా,షేక్ సైదా,మీరావలి, దుర్గి మండల అధ్యక్షుడు సంషుద్దీన్, రెంటచింతల మండల అధ్యక్షుడు చాంద్ బాషా, కారంపూడి అధ్యక్షుడు, షేక్ సైదా, నజీర్, వెల్దుర్తి మండల అధ్యక్షుడు శ్రీను బాషా, పాల్గొన్నారు.

# ఇద్దరు మంత్రులుండి పంటల్ని ఎండబెడుతున్నారు : ప్రత్తిపాటి



యడ్లపాడు, మేజర్ న్యూస్: పల్నాడు జిల్లాలో ఇద్దరు మంత్రులుండి కూడా పంటల్ని ఎండబెడుతున్నారని మాజీమంత్రి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ధ్వజమెత్తారు. ఈ ప్రాంతానికి ఇద్దరు మంత్రులు ఉన్నారని చెప్పుకోవడానికి తప్పం ఏం ఉపయోగం అని ఆయన ప్రశ్నించారు. కరవు బారిన పడిన రైతుల ఆరుతడి పంటలకు సాగునీరైనా ఇవ్వండి.. నష్టపరిహారమైనా చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యడ్లపాడు మండలం సొలస, లింగారావుపాలెం గ్రామాల మధ్య ఎండిన పంట పొలాలను తెదేపా నేతలతో కలిసి ప్రత్తిపాటి పరిశీలించారు. బాధిత రైతులతో మాట్లాడారు. తడులు అవసరమైన సమయంలో సాగునీరు అందుబాటులో లేక.. వర్షాలు కురవక పంట పొలాలు ఎండుముఖం పట్టాయని రైతులు ప్రత్తిపాటి వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. అత్యవసరమైన ఈ సమయంలో నీరు అందకపోవడంతో తీవ్ర నష్టం వాటిల్లుతున్నట్లు రైతులు వాపోయారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ రాష్ట్రంలో సాగునీటి సంక్షోభం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమే అన్నారు. దీనిపై సీఎం జగన్, మంత్రులు కనీసం పెదవి విప్పకపోవడం శోచనీయమని దుయ్యబట్టారు. ప్రభుత్వ అవగాహనాలోపంతోనే కుడి కాల్వ కింద సాగు చేసిన పంటలు రైతుల కళ్లెదుటే ఎండుతున్నాయని, ఇందుకు వైకాపా ప్రభుత్వానిదే బాధ్యతని ప్రత్తిపాటి పేర్కొన్నారు. వైకాపా పాలనలో రైతులకు అన్ని విధాలా వ్యవసాయం నష్టమే తప్ప లాభసాటిగా లేదన్నారు. ముందు ఆరుతడి పంటలే వేయాలని చెప్పింది ఈ ప్రభుత్వమని, ఇప్పుడు అవసరమైన సమయంలో కనీసం సాగునీరు అందించకపోతే రైతులకు దిక్కెవరు అని మండిపడ్డారు. కరవు పరిస్థితులు ఇంత తీవ్రంగా ఉంటే చిలకలూరిపేట నియోజకవర్గం పరిధిలో మంత్రి విడదల రజిని పట్టించుకున్న పాపాన పోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో కరవు పరిస్థితి, ఆరుతడి పంటలకు నీటి విడుదలపై సమీక్ష చేసిన దాఖలాలు కూడా లేవ న్నారు. సాగునీటి పారుదలశాఖ మంత్రి అంబటి రాంబాబుకి వీటిని పట్టించుకు నేంత తీరిక లేకపోయిందని ఎద్దేవా చేశారు. లక్షల రూపా యలు పెట్టుబడి సాగు చేసిన మిరప, మినుము, మొక్కజొన్న, కంది, అక్కడక్కడా వేసిన వరి, ఇతర ఆరుతడి పంటల్ని కాపా డుకోవడం రైతులకు తలకు మించిన భారంగా మారిందని వాపోయారు. ఈ ప్రాంతంలో తక్షణం కరవు మండలాల్ని ప్రకటించి ప్రత్యామ్నాయ ప్రణాళికలు అమలు చేయాలని, నష్టపోయిన ప్రతి ఎకరాకు అత్యవసర ప్రాతిపదిక పరిహారాలు చెల్లించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ-క్రాప్, ఆర్బీకేలు అంటూ తరచూ హడావుడి చేసే ప్రభుత్వం వాటిసాయంతో వెంటనే పంటనష్టం అంచనా వేసి సాయం అందించి వారి చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు.

# 50 రోజులు కాదు..శత దినోత్సవాలు జరుపుకుంటారు



సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ : చంద్రబాబు నాయుడు జైలుకు వెళ్ళటానికి నేనో, వై ఎస్ ఆర్ సిపి నో, ముఖ్యమంత్రి జగనో కారణం కాదని... ఆయన చేసిన పాపాలు, తప్పులే బాబును జైలు పాలు చేశాయని రాష్ట్ర జలవనరుల శాఖా మాత్యులు అంబటి రాంబాబు విమర్శించారు. ఆదివారం మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయం ప్రాంగణంలో జరిగిన " వై ఏపీ నీడ్స్ జగన్ " కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షులు నక్క శ్రీనివాసరావు అధ్యక్ష వహించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ 50 రోజులు కాదని కారాగార శత దినోత్సవాలు జరుపుకుంటారని వివరించారు. వ్యవస్థల్ని మేనేజ్ చేసి బాబును జైల్లో ఉంచామని ఆరోపిస్తున్నారని, ఇప్పటి దాకా వ్యవస్థలను మేనేజ్ చేసింది మేము కాదనే సంగతి గుర్తు పెట్టుకోవాలన్నారు. మీ పిన్నమ్మను తీసుకొని అమిత్ షా కాళ్లు పట్టుకుని లోకేష్ ..నువ్వు ఏం మ్యానేజ్ చేయాలనుకున్నావో ప్రజలకు తెలుసన్నా రు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ చేతులె త్తేసిందని, రాబోయే ఎన్నికల తర్వాత ఆంధ్రప్రదేశ్లో కూడా చేతులెత్తేస్తుందని, చివర గడియల్లో ఆ పార్టీ ఉందని స్పష్టం చేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుని, మాట తప్పకుండా, మడం తిప్పకుండా, పారదర్శకంగా సంక్షేమ పాలన అందిస్తున్న జగన్ ను తట్టుకోలేక, ఆయన ముందు నిలబడే శక్తి లేక, ఆయనకు అండగా నిలిచిన నాపై ఫ్రస్టేషన్ తో దాడులు చేస్తున్నారని ..మంత్రి నిప్పులు చెరిగారు. ఒక సామాజిక వర్గం వారే నా పైన దాడి చేస్తున్నారని, మీ దాడులకు భయపడేది లేదని, వైఎస్ఆర్సిపి కోసం ఎంత దూరమైనా వెళ్తానన్నారు. పవన్ కళ్యాణ్ మావాడు, మావాడు అని మా కులం వాళ్లంతా, కాపు సామాజిక వర్గమంతా అనుకుంటున్నారని పవన్ మనవాడు కాదని.... చంద్రబాబు నాయుడు దగ్గర పనివాడని గుర్తు పెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి పూర్వ శాసనసభ్యులు యర్రం వెంకటేశ్వర రెడ్డి గుంటూరు మిర్చి యార్డ్ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, ఎంపీపీ మారరు పద్మ, జెడ్పీటీసీ సభ్యురాలు సిరిగిరి చంద్రకళ, ఏఎంసీ చైర్మన్ పెండెం బాబురావు, మండల నాయకులు ఎం జె ఆర్ లింగారెడ్డి, సిరిగిరి గోపాలరావు, జె సి ఎస్ ఇంచార్జ్ రెండెద్దుల వెంకటేశ్వర రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, క్రియాశీల కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

# సాతులూరు రామాలయంలో అయ్యప్ప, భవాని, శివ స్వాములకు భిక్ష ఏర్పాటు



నాదెండ్ల, మేజర్ న్యూస్ : మండలంలోని సాతులూరు గ్రామ రామాలయంలో నవంబర్ 1వ తేదీ బుధవారం నుండి మాలధరించిన స్వాములకు సాయంత్రము భిక్ష ఏర్పాటు చేయటానికి ఆలయ ధర్మకర్తలు పూనుకున్నారు. ఈ భిక్ష కార్యక్రమానికి రోజుకు 5000 రూపాయల ఖర్చు అవ్వుతుంద న్నారు. ఈ నేపథ్యంలో ధన సహాయమును చేయదలసిన దాతలు స్పందించాలని ధర్మకర్తల కోరారు. ప్రేరేపించబడిన భక్తులు ఆలయ కమిటీ వారిని సంప్రదించవల్సింది గా కోరారు. కావున మాలదరించిన స్వాములు తప్పక భిక్ష స్వీకరించగల రని కోరారు, ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు, అర్చకులు, పలువురు భక్తులు పాల్గొన్నారు.

# ఖాదర్ మస్తాన్ దర్గా వద్ద ప్రత్యేక పూజలు



చిలకలూరిపేట రూరల్, మేజర్ న్యూస్ : చిలకలూరిపేట మండలం పసుమర్రులోని ఖాదర్ మస్తాన్ దర్గా వద్ద పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి. దర్గా అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కక్కెర పుల్లారావు ఆధ్వర్యంలో దాదాపు 300 మందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా పుల్లారావు మాట్లాడుతూ ప్రతి పౌర్ణమి రోజున పూజ కార్యక్రమాలు, గోపూజ, అన్నదానమ్ ఉంటుందన్నారు. స్థానికులే కాకుండా పలు ప్రాంతాల నుంచి ముస్లిమ్, హిందూ భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకుంటారని తెలిపారు. నెలనెలా జరిగే ఈ కార్యక్రమాలకు భక్తులు సహకరించాలని పుల్లారావు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు దర్గా అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రేపు సీఆర్ మోహన్ స్మారక స్థూపం ఆవిష్కరణ : కె రామకృష్ణ




నాదెండ్ల మేజర్ న్యూస్ : తాడిత పీడిత ప్రజల కోసం, వారి అభ్యున్నతే లక్ష్యం జీవితపు చరమాంకం వరకు పోరాడిన మహోన్నత వ్యక్తి , నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు యోధుడు సీఆర్ మోహన్ స్మారక స్థూప ఆవిష్కరణ ఈ నెల 31వ తేదీ నిర్వహిస్తున్నట్లు సీపీఐ ఏరియా కార్యదర్శి నాగబైరు రామసుబ్బాయమ్మ తెలిపారు. ఆదివారం సీపీఐ కార్యాలయంలో సీఆర్ మోహన్ స్మారక స్థూపం ఆవిష్కరణ కార్యక్రమ కరపత్రాలను సీపీఐ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిలకలూరిపేట ప్రాంత ప్రజా సమస్యల తో పాటు రైతాంగ, కార్మిక పోరాటాలకు సీఆర్ మోహన్ అగ్రభాగంలో నిలియారని కొనియాడారు. మున్సిపల్ కౌన్సిలర్‌గా అనేక సమస్యలను వెలుగులో తెచ్చి వాటి పరిష్కారానికి కృషి చేశారని, ప్రజా నాట్య మండలి కళాకారుడుగా సమాజంలోని రుగ్మతల నిర్మూలన కోసం పాటు పడ్డారని తెలిపారు. అటువంటి మోహన్‌రావును స్మరించుకుంటూ చిలకలూరిపేట పట్టణంలోని నరసరావుపేట సెంటర్‌లో సీఆర్ మోహన్ స్మారక స్థూపం ఏర్పాటు చేశారని వివరించారు. ఈ స్థూపాన్ని ఈ నెల 31వ తేదీ సాయంత్రం 4గంటలకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సభలో రామకృష్ణతో పాటు సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి మారుతీ వర ప్రసాద్, తదితర నాయకులు పాల్గొంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, అభిమానులు, సీఆర్ మోహన్ సన్నిహితులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి బాబురావు, మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, నాయకులు బొంతా భగత్‌సింగ్, లక్షాధికారి తదితరులు పాల్గొన్నారు.

# సాయి ప్రశాంతి వృద్ధాశ్రమంలో మెదస్విని జన్మదిన వేడుకలు



చిలకలూరిపేట, మేజర్ న్యూస్ : పట్టణంలోని సాయి ప్రశాంతి వృద్ధుల ఆశ్రమంలో వైసిపి పల్నాడు జిల్లా కార్యవర్గ సభ్యులు బాణావతు అంజిబాబు నాయక్ కుమార్తె జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణ రెండోవ క్లస్టర్ అధ్యక్షులు విడదల కమలేంద్ర, పట్టణ ఎస్టీ సెల్ అధ్యక్షులు బాణావతు బాలకోటి నాయక్ పాల్గొన్నారు. వారి చేతుల మీదగా కేక్ కట్ చేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని చిన్నారి మేదస్విని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మేడిశెట్టి శ్రీనివాసరావు, కుప్పాల శంకర్రావు, బాణావతు రాంబాబు నాయక్ తోపాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఉచిత కృత్రిమ పాదాల పంపిణీ శిబిరం



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: చేతన ఫౌండేషన్ మరియు బార్క్లైజ్ ఫౌండేషన్ వారి ఆర్థిక సహకారం తో వాసవి క్లబ్, రోటరీ క్లబ్ మాచర్ల, రోటరీ క్లబ్ ఖమ్మం వారు సంయుక్తంగా వి. ఎల్. దత్ ఆడిటోరియం నందు ఏర్పాటు చేయబడిన కార్యక్రమంలో ఉచిత కృత్రిమ పాదాల పంపిణీ శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. శిబిరంలో మాచర్ల మరియు వివిధ ప్రాంతాలకు సంబంధించిన దాదాపు 85 మంది దివ్యాంగులకు కృత్రిమ పాదాలను అమర్చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు కేశవ కిషోర్, వెనిగళ్ళ అనిల్ కుమార్, ఫౌండేషన్ సెక్రటరీ పసుమర్తి రంగారావు పాల్గొన్నారు. ఉచిత కృత్రిమ పాదాల పంపిణీ తో పాటుగా దివ్యాంగురాలైన షేక్ సైదాబీకి ట్రై సైకిల్ ను, ఆర్థిక స్వాలంబన కొరకు పోలిశెట్టి మాధవి, లక్ష్మీదేవి లకు రెండు కుట్టు మిషన్లను కూడా అందించడం జరిగింది. ఇవ్వబడిన కృత్రిమ పాదాలను సరైన పద్ధతిలో ఉపయోగించుకోవాలని, దివ్యాంగులమని ఆలోచన లేకుండా, ఉత్తమమైన జీవితాన్ని గడుపుతూ ఉన్నత స్థితికి చేరుకోవాలని ఫౌండేషన్ నిర్వాహకులు అభిలాషించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడానికి ప్రత్యేక ఏర్పాట్లు కల్పించిన కెసిపి యాజమాన్యం తరఫున హెచ్.ఆర్. జి. శ్రీనివాసరావు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు చిన్ని సత్యనారాయణ, పఠాన్ నాగూర్ వలి, వాసవి క్లబ్ అధ్యక్షులు చెన్నకేశవ రావు, రోటరీ జిల్లా కార్యవర్గ సభ్యులు డాక్టర్ కొండవీటి రామకోటయ్య, సత్య ప్రసాదు, కృష్ణకుమారి, మస్తాన్వలి, చెరుకూరి నరసింహారావు, మేడం నాగేశ్వరరావు, చందోలు నాగేశ్వరరావు తదితర సభ్యులు పాల్గొన్నారు.

# వినూత్న నిరసనతో పత్తిపాటి




చిలకలూరిపేట మేజర్ న్యూస్ : రాష్ట్రంలో నాలుగు న్నరేళ్ల జగన్ అరాచక, నిరంకుశ పాలనకు వారి మంత్రులు చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్రల ఫ్లాప్ షోనే సాక్ష్యమని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ప్రతిపాటి మాట్లాడుతూ చేతిలో అధికారం, అంగబలం, అర్థబలం అన్నీ ఉన్నా మంత్రుల యాత్రను ప్రజలు కనీసం పట్టించుకోవడం లేదంటేనే జగన్ ప్రభుత్వంపై వ్యతిరేకత ఏ స్థాయిలో ఉందో అర్థం అవుతోందని ఆయన చురకలు వేశారు. చంద్రబాబు అక్రమ అరెస్టు, ఇన్ని రోజుల నిర్బంధానికి నిరసనగా ఆదివారం యడ్లపాడు మండలం లింగారావుపాలెం, చిలకలూరిపేటలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద చేపట్టిన జగనాసురుడు కళ్లు తెరిపిద్దాం నిరసన కార్యక్రమాల్లో ప్రత్తిపాటి పాల్గొన్నారు. కళ్లకు గంతలు కట్టుకుని చంద్రబాబుకు మద్దతుగా నిజం గెలవాలి అంటూ పెద్దఎత్తున నినదించారు. అనంతరం ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడారు. దొంగ ఓట్ల నమోదు, అవినీతి, అక్రమాల గుట్టు బయటకు వస్తున్నాయనే చంద్రబాబును అక్రమ నిర్బంధంలో పెట్టి, బెయిల్ కూడా రాకుండా అడ్డుకుంటున్నారా? అని సూటిగా ప్రశ్నించారు. ఈ నిర్బంధం నెపంతో ఆయన ఆరోగ్యం, ప్రాణాలకు హాని తలపెట్టి శాశ్వతంగా అడ్డు తొలగించుకోవాలని చూస్తున్నారా? అని జగన్ ప్రభుత్వంపై ప్రత్తిపాటి ధ్వజమెత్తారు. పగ, ప్రతీకారాలు, అధికారమదంతో మూసుకునిపోయిన ముఖ్యమంత్రి జగన్, వైకాపా నేతల కళ్లు ఇకనైనా తెరుచుకోవాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఎన్నికలకు పట్టుమని ఆరు నెలలు కూడా లేదు. ఎన్నికల సంఘం మార్చిలోనే ఎన్నికల నోటిఫికేషన్ అంటోంది. ఆ మేరకు ముసాయిదా ఓటర్ల జాబితాను కూడా విడుదల చేసింది. ఇలాంటి సందర్భంలో ప్రతిపక్ష నాయకుడిని కనీస అరెస్టు చేయడాన్ని, 51 రోజులుగా జైల్లోనే ఉంచడాన్ని అధికారదాహంతో చేసిన కుట్రగాక ఏం అనుకోవాలి? అసలు ఏ ఆధారంతో చంద్రబాబుపై కేసు పెట్టారు, ఎంత అవినీతి జరిగింది, వాటితో చంద్రబాబుకు సంబంధం ఏమిటంటే ఈ రోజుకీ ఎలాంటి ఆధారాలు చూపించలేకపోయారని మండిపడ్డారు. ఇప్పుడు కొత్తగా తెలుగుదేశం పార్టీ బ్యాంకు ఖాతా వివరాలు కావాలని కొత్త నాటకానికి తెరతీశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటన్నింటికీ అతిత్వరలోనే జగన్, వైకాపా ప్రభుత్వం ప్రజాకోర్టులో మూల్యం చెల్లించుకోక తప్పదని ప్రత్తిపాటి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేమవరంలో ముత్యాలమ్మ తల్లికి బోనాలు



మాచవరం మేజర్ న్యూస్ : మండలంలోని వేమవరం గ్రామంలో వేంచేస్తున్నా ముత్యాలమ్మ తల్లి దేవాలయంలో కులాలకతీతంగా ముత్యాలమ్మ తల్లి కి ఆదివారం బోనాలు సమర్పించారు. గ్రామంలోని మహిళలు కలశాలు తల మీద పెట్టుకొని గ్రామ పురవీధుల్లో ఊరేగింపుగా మహిళలు ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. ప్రతి సంవత్సరం ముత్యాలమ్మ తల్లికి బోనాలు అందజేసేవారు. మహిళలు గ్రామ పురవీధులు వైద్యాలతో ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించారు. వర్షాలు పడాలని , గ్రామం పాడి పంటలతో సస్యశ్యామలంగా ఉండాలని బోనాలు సమర్పిస్తారు. గ్రామస్తులు అందరూ కలిసి ముత్యాలమ్మ తల్లికి ప్రతి సంవత్సరం అలాగే ఈ సంవత్సరం కూడా అధిక సంఖ్యలో మహిళలు ఈ బోనాల పండుగ పండగలాగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గాదె. కనకారెడ్డి గ్రామస్తులు తదితరులు అందరూ పాల్గొన్నారు.

# జనసేన నియోజకవర్గ అధికార ప్రతినిధిగా రామాంజనేయులు



మాచర్ల, మేజర్ న్యూస్: జనసేన పార్టీ మాచర్ల నియోజకవర్గ అధికార ప్రతినిధిగా బూసా రామాంజనేయులు నియమితులయ్యారు. ఈ మేరకు ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరావు ఆయనకు నియామక పత్రం అందజేశారు. నియోజకవర్గ అధికార ప్రతినిధిగా బుసా రామాంజనేయులును నియమించడం పట్ల పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి పులిహరి, మండల అధ్యక్షులు తోటకూర శ్రీను, గుండెబోయిన సాంబశివరావు, గంధం మల్లయ్య, సీనియర్ నాయకులు నక్షత్ర ప్రసాద్, భీమా అమరయ్య, కొప్పుల వెంకటరమ, గ్రామ అధ్యక్షులు, జనసైనికులు పాల్గొన్నారు.

# ఢిల్లీకి చేరిన అమృత కలశ యాత్ర జడ్పిటిసి శివ యాదవ్




మాచవరం మేజర్ న్యూస్ : నా మట్టి నా దేశం కార్యక్రమంలో భాగంగా గుంటూరులో నిర్వహించిన అమృత కలశ మహోత్సవ కార్యక్రమంలో మాచవరం జడ్పిటిసి జువిని బోయిన శివ యాదవ్ పాల్గొని, మాచవరం మండలంలోని అన్ని గ్రామాల మట్టిని కలిసా బిందెలో నింపి వాటిని ఢిల్లీకి తీసుకువెళ్లారు. స్వాతంత్రం కోసం అమరులైన అమరవీరుల స్తూపాల వద్ద ఈ మట్టిని అందజేస్తామన్నారు. మాచవరం జడ్పిటిసి శివ యాదవ్ మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ ప్రజలు సేవ చేయడానికి ఎన్నుకున్న తర్వాత ప్రజా సేవతో పాటు అమృత కలశ యాత్రకు ఢిల్లీ రావడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన అన్నారు. ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనటం ఎన్నో అనుభవాలను నేర్చుకోవటం ఢిల్లీ పర్యటన ఉపయోగపడుతుందని ఆయన అన్నారు.

## అన్నప్రసాద వితరణకు దాతలు సహకరించాలి - ఎల్లంపల్లి రవిశంకర్



చిలకలూరిపేట, మేజర్ న్యూస్ : జాతీయ రహదారి ప్రక్కన ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి వారి దేవస్థానం ప్రాంగణంలో నవరాత్రులు తొలి రోజు నుంచి దీక్షదారులందరికి మధ్యాహ్నం అన్న ప్రసాద వినియోగ కార్యక్రమం ప్రారంభించబడిందని ఆలయ అభివృద్ధి కమిటీ కార్యదర్శి వెల్లంపల్లి రవిశంకర్ తెలిపారు. ఈ అన్న ప్రసాదం జనవరి 15 సంక్రాంతి పండుగ వరకు కొన సాగతుందన్నారు. దాతల సహకారంతో నిర్వహించబడుచున్న ఈ కార్యక్ర మానికి ప్రేరేపించబడిన దాతలు ముందుకు వచ్చి సహకరించి కార్యక్రమాన్ని ముందుకు నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు అభివృద్ధి కమిటీ సభ్యులు వున్నారు.

## మట్టి ఖర్చులు అందజేత



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: పట్టణంలోని 2వ వార్డు కు చెందిన కొమ్ము మాణిక్యం అనారోగ్యంతో మృతి చెందారు. మాచర్ల మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన్న ఏసోబు మృతి చెందిన మాణిక్యం పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. మట్టి ఖర్చుల నిమిత్తం 5000 రూపాయల ఆర్థిక సాయంను అందించారు.

## ఘనంగా సీఐ సమీముల్లా జన్మదినోత్సవం



మాచర్ల, మేజర్ న్యూస్: మాచర్ల రూరల్ సీఐ షేక్ సమీముల్లా జన్మదినోత్సవ కార్యక్రమం రూరల్ స్టేషన్లో స్టేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరిగింది. సీఐ షమీముల్లాను స్టేషన్ సిబ్బంది శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును సిఐ సమీముల్లా కట్ చేశారు. సీఐ షమీముల్లాకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో మాచర్ల రూరల్ విజయపురి సౌత్ వెల్దుర్తి ఎస్సైలు రాజశేఖర్, అనిల్ కుమార్ రెడ్డి, శ్రీహరి, స్టేషన్ సిబ్బంది బాలకృష్ణ, రాజేష్, భాషా, రాజు, తదితరులు ఉన్నారు.

# గణపవరంలో జనసేన జండా ఆవిష్కరించిన పెంటేల బాలాజీ



నాదెండ్ల, మేజర్ న్యూస్ : నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు పెంటేల బాలాజి ఆధ్వర్యంలో గణపవరం గ్రామంలోని 3వ వార్డ్ రాజీవగాంధీ కాలనీలో జనసేన జండా ఆవిష్కరణ జరిగింది. ఆ పార్టీ సీనియర్ దళిత నాయకులు ముద్దా యోబు జెండా ఎగురవేసారు. అలాగే 1 వార్డు అంబేద్కర్ కాలనీ లో అంబేద్కర్ యూత్ రాజా ఆధ్వర్యంలో జనసేన పార్టీ జెండా ఆవిష్కరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు బాలాజికి హారతి పట్టి స్వాగతం పలికారు, రైతులు ఉత్సాహంగా ట్రాక్టర్లకు జనసేన జెండాలు కట్టి వేలాది మంది ఊరేగింపుగా పాల్గొని బాలాజీ కి బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా బాలాజి మాట్లాడుతూ చిలకలూరిపేట నియోజకవర్గం వైస్సార్సీపీకి కంచుకోటలయిన దళిత వాడల్లో మొట్ట మొదటిగా జనసేన జెండాలు ఎగురవేయడం జరిగిందన్నారు. వాడల్లో వస్తున్న విశేష స్పందన చూస్తుంటే జనసేన పార్టీనీ, పవన్ కళ్యాణ్ నాయకత్వంనీ ప్రజలు ఎంతగా కోరుకుంటున్నారో అర్థం అవుతుందని బాలాజి అన్నారు. వైస్సార్సీపీ పాలనలో ఎస్సీ, ఎస్టీలకు రావాల్సిన సబ్ ప్లాన్ నిధులను దారిమల్లించి వారిని ఓటు బ్యాంకు గా వినియోగించుకుని ఏ విధంగా మోసం చేస్తున్నారో ప్రజలు తెలుసుకున్నారని, అందుకే వైసీపీ పార్టీ నీ వీడి జనసేన వైపు చూస్తున్నారని పెంటేల బాలాజి అన్నారు. జనసేన టీడీపీ ఉమ్మడిగా అధికారం వచ్చాక ఇప్పుడు ఇస్తున్న సంక్షేమ పథకాలాతొ పాటుగా రాష్ట్రాభివృద్ధితో పాటుగా ప్రతి నియోజకవర్గంలోని నిరుద్యోగులను 100 మందికి 10 లక్షలు అంధించి వారిని పారిశ్రామికులాగా తయారు చేస్తామని, గ్యాస్ 500 లకే అందిస్తామని, రేషన్ బియ్యం బదులుగా మహిళలు ఖాతా లో డబ్బులు జమ చేస్తామని తెలియచేసారు. రాష్ట్రంలో రేషన్ బియ్యం మాఫియా ప్రజలకు చేరకుండానే 10 రూపాయలుకు కొని 30 రూపాయలకు ఇతర దేశాలకు ఎగుమతి చేయటంలో చిలకలూరిపేట మంత్రి విడదల రజని మొదటి స్థానంలో ఉన్నారని, నియోజకవర్గం లో ఇసుక, మట్టి, గ్రానైట్ క్వారిల్లు మధ్యంపై అక్రమ సంపాదనతో మంత్రి దండుకుంటున్నారని, ఊరి మధ్యలో ఉన్న దళిత వాడలను ఊరుకి 4 కిలోమీటర్ల దూరంలో ఇంటి పునాదులు కూడా నిలువని చౌడు భూముల్లో కేటాయించారని, త్రాగునీరు కూడా మురికిగా వస్తున్నాయని ప్రజలు బాలాజికి మొరపెట్టుకున్నారు. రాబోయేది జనసేన టీడీపీ ఉమ్మడి ప్రభుత్వం అని అందరికీ సమానత్వం వచ్చేలా పవన్ కళ్యాణ్ కృషి చేస్తారనే భరోసా ఇస్తున్నామని బాలాజి తెలిపారు. ఈ కార్యక్రమంలో గణపవరం గ్రామ టీడీపీ నాయకులు ఫ్లోర్ లీడర్ గంగా శ్రీను పాల్గొని అధికార పార్టీ అవినీతి ఎండగడుతూ రాబోవు ఎన్నికలలో జనసేన - తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడేలా ప్రజలు అందరు ఓటు రూపం లో బలంగా చూపించాలని కోరారు. ఈ సందర్భంగా నియోజకవర్గం నాయకులు బాలాజి మీడియా తొ మాట్లాడుతూ జనసేన పార్టీ జెనరల్ సెక్రటరీ శ్రీ కొణిదెల నాగబాబు పుట్టిన రోజు పురస్కరించుకొని 2000 మంది ప్రజలకి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజల తరుపున మరియు చిలకలూరిపేట జనసేన పార్టీ తరుపున శుభాకాంక్షలు తెలియచేస్తూ ఈ జెండా కార్యక్రమం నాగబాబు గారి పుట్టినరోజు కానుకగా అందిస్తున్నామని తెలియచేసారు. గణపవరం గ్రామ ప్రజలు సంతోషం తో జనసేన తెలుగుదేశం పొత్తు కీ సహకరిస్తాం అని నినాదలు చేసారు.

# చిలకలూరిపేట టిడ్కో గృహాల్లో మహిళ అనుమానస్పద మృతి



చిలకలూరిపేట మేజర్ న్యూస్ : చిలకలూరిపేట 52 ఎకరాల్లో నివాసముంటున్న మహిళ అనుమానస్పదంగా మృతి చెందిన సంఘటన ఆదివారం వెలుగు చూసింది. అర్బన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని కృష్ణమహాల్ సెంటర్కు చెందిన షేక్ ముంతాజ్ బేగం (47) టిడ్కో గృహాల్లోని బ్లాక్ నంబర్' ఏ-64 మూడో అంతస్తులో టీ-10 ప్లాట్లో మృతి చెందింది.. స్థానికులు ఆ ప్లాట్ నుంచి దుర్వాసన వస్తుందన్న ఫిర్యాదుతో శనివారం రాత్రి అర్బన్ సీఐ సీ సీతారామయ్య ఆధ్వర్యంలో ఆ ప్రాంతానికి వెళ్లి తలుపు పగలగొట్టారు. ఆ గదిలో ముంతాజ్ బేగం అనుమానస్పదంగా మృతి చెంది కనిపించింది. అప్పటికే ఆమె మూడు రోజుల కిందట మృతి చెంది ఉండవచ్చని భావిస్తున్నారు. కృష్ణమహాల్ సెంటర్లో నివాసం ఉండే ఆమెకు టిడ్కో గృహాల్లో 500ల రూపాయల ఒక ప్లాటు కేటాయించారు. వంట పని చేసుకుంటూ జీవనం కొనసాగించే ఆమె అప్పుడప్పుడు, టిడ్కో గృహాలలోని ప్లాటు కూడా వెళ్లి వచ్చేదని స్థానికులు చెబుతున్నారు. పలువురితో వివాహేతర సంబంధాలు ఉండటంతో, ఈ నేపథ్యంలోనే మృతి చెంది ఉంటుందని భావిస్తున్నారు. భర్త మాబుమియా ఐదు సంవత్సరాల కిందట మృతి చెందగా, ఆమెకు 'ఇరువురు కుమారులు ఉన్నారు. మృతురాలి తల్లి ఆదాంబీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అర్బన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# టిడిపి ఆధ్వర్యంలో నిజం గెలవాలి కార్యక్రమం



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: మాచర్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు ఆధ్వర్యంలో ఆదివారం నిజం గెలవాలి కళ్ళు తెరిపిద్దాం జగనాసూర చీకటి పాలనకు అంటూ మాచర్ల పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమం లో మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షుడు కొమెర దుర్గారావు, ఎస్టి సెల్ అధ్యక్షులు. వజ్రం నాయక్, మైనార్టీ సెల్ అధ్యక్షులు నాగురు భాష, బండ్ల శ్రీను, బండ్ల బ్రహ్మం,కామన బోయిన. కాశి లింగం, వీరు. మాచర్ల వాసు. బోసాని వేణు. కొమెర శివ. మంజుల మంజుల వెంకటేశ్వర్లు. భవాని శంకర్. షేక్.అన్వర్ షేక్ మైన. షేక్ సైపుల్ల. మాచర్ల బాబు. కామనబోయిన రవి. దానం బాబు. సంబోజు వేణు. అలేఖ్య. బుల్లెద్దులప్రకాష్. కమలాకర్. చల్ల హరి. జ్యోతి అంజి. గిల్లిపోకు మరియదాసు. రమేష్. బత్తుల కోటి. ఉప్పుతోల చెన్న. శ్రీనివాస్ రెడ్డి. పులుసు లక్ష్మారెడ్డి. బత్తుల దుర్గారావు. కొమెర శీను. బట్లకుంట్ల ఆంజనేయులు. వెంకీ. బత్తుల నీలం రాజు. బత్తుల లక్ష్మీనారాయణ.. దేరంగుల ఏడుకొండలు. బత్తుల వెంకటేశ్వర్లు. మంగమ్మ. పద్మక్క. ఆశీర్వాదం. ఏసమ్మ. పోసిన కుమారి. టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుర్రి శివారెడ్డి ఆధ్వర్యంలో కళ్ళు తెరవాలి కార్యక్రమం



వెల్దుర్తి, మేజర్ న్యూస్: చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా కళ్ళు తెరవాలి కార్యక్రమం చేపట్టిన రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రిశివారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు.ఈ ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడును కక్షపూరితంగా ఇరికించారని ఆయనను తక్షణమే విడుదల చేయాలని అన్నారు.వైసీపీ ఓడిపోతుందనే భయంతోనే ప్రణాళిక ప్రకారం ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు ను అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. చంద్రబాబు అరెస్టుపై కార్యకర్తలు కళ్ళు తెరవాలని శివారెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు దిర్శినాల వీరారెడ్డి, కాళంగి రంగయ్య, జవిశెట్టి కోటేశ్వరరావు, అలవాల వెంకటరెడ్డి, కళ్ళం హనిమిరెడ్డి, దేశిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి,సోముల పెద్ద నారాయణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా నాగబాబు పుట్టినరోజు వేడుకలు




మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, పీఏసీ మెంబర్ కొణిదల నాగబాబు పుట్టినరోజు వేడుకలు మాచర్ల జనసేన పార్టీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కేకును కత్తిరించి నాగబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి పులిహోరి, నియోజకవర్గ అధికార ప్రతినిధి బుసా రామాంజనేయులు, మండల అధ్యక్షులు తోటకూర శ్రీనివాసరావు, గుండెబోయిన సాంబశివరావు, గంధం మల్లయ్య, సీనియర్ నాయకులు నక్షత్రపు ప్రసాద్, బీమా అమరయ్య, కొప్పుల వెంకటరమణ, గ్రామ అధ్యక్షులు జనసైనికులు పాల్గొన్నారు.,

## కృష్ణమాచార్య కళాపీఠం వారి శతజయంతి ఉత్సవాలు

గుంటూరు కల్చరల్, మేజర్ న్యూస్: స్థానిక లక్ష్మీపురం శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘంలోని త్యాగరాజ కళావేదికగా ఆదివారం కృష్ణమాచార్య కళాపీఠం శతజయంతి ఉత్సవాలు కార్యదర్శి బుచ్చయాచార్యుల ఆధ్వర్యంలో వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సభకు పూర్వ ప్రధానాచార్యులు హిందు కళాశాల కవిరాజహంస డాక్టర్ దీవి నరసింహాచార్యులు పాల్గొన్నారు. తొలుత కార్యక్రమాలను పూర్వ ప్రధానాచార్య డాక్టర్ వీ.ఎస్.డీ.శ్యామసుందరీదేవి జ్యోతిప్రకాశనం చేసి ప్రారంభించారు. పూర్ణవల్లి సభకు ఆహ్వానం పలకగా ముఖ్య అతిథి డాక్టర్ దీక్షిత్ మాట్లాడుతూ ఉత్తమ పురస్కారగ్రహీత, కృష్ణమాచార్యులు విజయవాడ ఆకాశవాణి, కేంద్రానికే వన్నెతెచ్చిన సంగీత,సాహితీ శిరోమణి అన్నారు. వారు వెలువరించిన సంస్కృత కావ్యాలు అజరామరం అంటూ ఆచార్యులవారిని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. అనంతరం జరిగిన బృందగానంలో అన్నమాచర్య, తిరు వెంకటాచార్యులు. కృష్ణమాచార్యులు వారి కీర్తనలను రసరమ్యంగా శాంతిశ్రీ,తుషారపుర్ణవల్లి, లక్ష్మీశ్రీహరి, సూర్యలక్ష్మి గానం చేశారు. వీరికి వయోలిన్ పై సుబ్రహ్మణ్య రాజు, మృదంగంపై సూర్య చక్కటి సహకారాన్ని అందించారు. అనంతరం ప్రధాన కచేరీలో హైదరాబాద్ కళాకారుడు కౌశిక్ కళ్యాణ్ గాత్ర కచేరీ సంగీత ప్రియులను అలరించింది. వీరికి వయోలిన్ పై దినకర్,మృదంగంపై సురేష్ బాబు,ఘటంపై హరిబాబు సహకారం కచేరిని రక్తి కట్టించాయి. పతంజలి వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

## ఎన్జీవో ఉద్యోగుల నివేశన స్థలాల కల సాకారం సంతోషదాయకం : ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : ఎన్జీవో ఉద్యోగుల నివేశన స్థలాల కల సాకారం కావటం సంతోషదాయకమని ఎమ్మెల్సీ, ప్రభుత్వ చీఫ్ డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు అన్నారు. ఏపీ ఎన్జీవో అసోసియేషన్ పొన్నూరు తాలూకా యూనిట్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్జీవో కాలనీ లో ఆదివారం ఏర్పాటుచేసిన ఎన్జీవో నివేశన స్థలాల ప్లాట్ల రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ పంపిణీ సభలో ఆయన ప్రత్యేక ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సభకు ఏపీ ఎన్జీవో అసోసియేషన్ గుంటూరు జిల్లా శాఖ అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. సభలో డాక్టర్ ఉమా రెడ్డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రెండున్నర దశాబ్దాలు కాలంగా మరుగున పడి ఉన్న ఎన్జీవో ఉద్యోగుల నివేశన స్థలాల రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు పంపిణీ చేయటం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఇందుకు కృషి చేసిన పొన్నూరు తాలూకా యూనిట్ ఎన్జీవో అసోసియేషన్ నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. సభలో మరో ముఖ్య అతిథిగా పాల్గొన్న పొన్నూరు శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ పొన్నూరు నియోజకవర్గంలో గత 25 సంవత్సరాలుగా దీర్ఘకాలిక సమస్యలు ఉన్నాయని వాటిని ప్రాధాన్యత ఇచ్చి దశలవారీగా పరిష్కరించటం జరుగుతుందన్నారు. పొన్నూరు తాలూకా ఎన్జీవో అసోసియేషన్ ఉద్యోగుల నివేసన స్థలాల సమస్య దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉందన్నారు. ఎన్జీవో అసోసియేషన్ సభ్యుల సహకారంతో ఎట్టకేలకు పరిష్కారం జరిగిందన్నారు. అంతకుముందు డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, స్థానిక ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య చేతుల మీదుగా పొన్నూరు ఎన్జీవో కాలనీ ప్రారంభించారు. పొన్నూరు తాలూకా ఎన్జీవో అసోసియేషన్ తరపున అతిధులను ఘనంగా సన్మానించారు. అనంతరం 18 ఎకరాల లో ప్లాట్లు వేసిన 230 మంది ఉద్యోగులకు గాను 60 మందికి రిజిస్ట్రేషన్లు పూర్తయిన డాక్యుమెంట్లను డాక్టర్ ఉమా రెడ్డి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ఎన్జీవో ఉద్యోగులకు అందజేశారు చేశారు. ఈ సభలో ఎంప్లాయిస్ వెల్ఫేర్ గవర్నమెంట్ సలహాదారు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి,ముఖ్య అతిథులు ఏపీ ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కే వి శివారెడ్డి, ఉపాధ్యక్షుడు షేక్ నాగూర్ షరీఫ్, ఏపీ ఎన్జీవో అసోసియేషన్ గుంటూరు శాఖ కార్యదర్శి సతీష్ కుమార్, పొన్నూరు తాలూకా యూనిట్ ఏపీ ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్షుడు కే ఆనంద సాయిబాబు, కార్యదర్శి జి శ్రీనివాసరావు, ప్రత్యేక ఆహ్వానితులు ఏఎంసీ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, స్టేట్ మైనార్టీ కమిషన్ సభ్యులు షేక్ సైఫుల్ల, జిల్లా వ్యవసాయ సలహా మండలి డైరెక్టర్ బొద్దులూరి రంగారావు, పొన్నూరు తాలూకా యూనిట్ ఎన్జీవో అసోసియేషన్ సభ్యులు, కార్యవర్గ సభ్యులు, స్థానిక వైసిపి నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి : లేళ్ళ అప్పిరెడ్డి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా జిల్లాలో అభివృద్ధి పనులు మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డిని ప్రభుత్వ విప్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ లబ్ధి చేకూరేలా తగు చర్యలు చేపట్టాలని సూచించారు. శాసనమండలిలో ప్రభుత్వ విప్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డిని ఆదివారం కలెక్టర్ బంగ్లాలో లేళ్ళ అప్పిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జరిగిన భేటీలో జిల్లాలో జరుగుతున్న అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరుపై వారిరువురు సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఆలోచనలు, ఆశయాల మేరకు జిల్లా అంతటా విస్తృతంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయన్నారు. వాటిని సకాలంలో పూర్తి చేసినప్పుడే ప్రజలకు ప్రగతి ఫలాలు సవ్యంగా అందుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో దీనిపై ప్రత్యేకంగా దృష్టి సారించి సంబంధిత అధికారులకు తగు ఆదేశాలని జారీ చేయాలని ఆయన కలెక్టర్‌ను కోరారు. ప్రధానంగా గుంటూరులో జరుగుతున్న అనేక అభివృద్ధి పనులను వేగిరం చేయాలన్నారు. సంక్షేమ కార్యక్రమాలను మరింత క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్ళేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం విద్యా వైద్యానికి ఇస్తున్న ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని జిల్లా అధికార యంత్రాంగం అందరికీ ఉచితంగా ఉత్తమ, ఉన్నత విద్య, అధునాతన వైద్యం అందేలా చూడాలన్నారు. అందరూ విద్యావంతులై, ఆరోగ్యవంతంగా ఉన్నప్పుడే ఏ సమాజమైనా అభివృద్ధి బాటలోపయనిస్తున్నందన్నదే ముఖ్యమంత్రి వైయస్ జగన్ భావనగా ఆయన తెలిపారు. అందులో భాగంగా ఇటీవల ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని గ్రామగ్రామంలోని ఇంటింటికీ చేరువ చేయాలన్నారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల సమగ్ర అభివృద్దే లక్ష్యంగా అన్ని ప్రభుత్వ శాఖలను అప్రమత్తం చేయాలని ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి కలెక్టర్‌ను కోరారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ పొన్నూరు ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం

పొన్నూరు మేజర్ న్యూస్ : రోటరీ క్లబ్ ఆఫ్ పొన్నూరు వారి ఆధ్వర్యంలో విజయవాడ హెల్ప్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ వారిచే స్థానిక పాత పొన్నూరు బాల కోటేశ్వర స్వామి దేవస్థానం కళ్యాణ మండపం నందు ఆదివారం ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరం నందు 300 మంది వృద్రోగులు శిబిరము నందు వైద్య పరీక్షలు చేయించుకోగా 50 మంది గుండె జబ్బుతో బాధపడుతున్న వారిని మెరుగైన చికిత్స నిమిత్తం మరియు గుండె ఆపరేషన్ల కొరకు ఎంపిక చేయటం జరిగినట్లు రోటరీ క్లబ్ ఆఫ్ పొన్నూరు అధ్యక్షులు బండారుపల్లి శ్రీనివాసరావు తెలిపారు. ఉచిత గుండె వైద్య శిబిరాన్ని డాక్టర్ బి శ్రీహరి ప్రారంభించగా పొన్నూరు పట్టణం మరియు పరిసర ప్రాంతాలకు చెందిన గుండె జబ్బులతో బాధపడుతున్న వారు వైద్య పరీక్షలు నిమిత్తం శిబిరానికి రావడం జరిగింది .వీరిని ఉచితముగా బీపీ, ఈసీజీ, ఈకో తదితర వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది.. వైద్య పరీక్షలు అనంతరం మెరుగైన వైద్యానికి 50 మంది ఎంపిక కాగా



ఆరోగ్యశ్రీ ఈ హెచ్ ఎస్ ల ద్వారా ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నట్లు రోటరీ క్లబ్ అధ్యక్షులు బండారుపల్లి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ పొన్నూరు అధ్యక్షులు బండారిపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ రోటరీ విద్యా వైద్య ఆరోగ్య వ్యవసాయ రంగాలలో ప్రపంచవ్యాప్తంగా సేవలందిస్తుందన్నారు. ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా పోలియో నిర్మూలన చేయగా , విద్యా వైద్య రంగాలలో మరిన్ని సేవలు అందించే విధంగా ముందుకు సాగుతుందన్నారు . పొన్నూరు రోటరీ క్లబ్ పొన్నూరు పరిసర ప్రాంత ప్రజలకు సేవలు అందించడంతోపాటు విద్యా ప్రమాణాలు పెంచేందుకు పాఠశాలలలో మరుగుదొడ్లు బెంచీలు పాఠ్య సామాగ్రిని అందించడం జరిగిందన్నారు. రానున్న కాలంలో దాతలు రోటరీ సభ్యుల సహకా రంతో మరిన్ని సేవలు అందించేందుకు ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో హెల్ప్ హాస్పిట ల్ వైద్యులు డాక్టర్ సుకుమార్, డాక్టర్ జ్వాలా సాయి, సూపర్వైజర్ సతీష్, పొన్నూరు రోటరీ క్లబ్ సెక్రటరీ బోడపాటి రామారావు, సర్వీస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రామినేని కిషోర్ బాబు సభ్యులు పాములపాటి రవీంద్రనా, థ్ ఎన్ మేఘనాథ్, తోట భాను, బి.వి చౌదరి, ఎం ఎం ఖుద్దుస్, జి ఎం ఎస్ గుప్తా, ఎన్ బాలకృష్ణ, డాక్టర్ రవి రాకేష్ దేవ్, కొత్త మాసు రామకృష్ణ, జి శివరామకృష్ణ, వెంకటేశ్వర్లు, గోగినేని రాధాకృష్ణ, ఆంజనేయులు, మహమ్మద్ జిలాని తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ విగ్రహం వద్ద కళ్లు తెరిపిద్దాం నిరసన కార్యక్రమం



మంగళగిరి మేజర్ న్యూస్: టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ నిర్భంధాన్ని నిరసిస్తూ మంగళగిరి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద టీడీపీ శ్రేణులు 'కళ్లు తెరిపిద్దాం' నిరసన కార్యక్రమాన్ని ఆదివారం రాత్రి నిర్వహించారు. రాత్రి 7 నుంచి 7.05 గంటల వరకూ జగనాసుర చీకటి పాల నకు నిరసనగా కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. సీఎం ఇప్పటికైనా కళ్ళు తెరవాల ంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లా డుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న జగనాసురుడికి కళ్లు తెరిపించ డానికే నిరసన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. స్కిల్ డెవలప్‌మెంట్ అక్రమ కేసులో చంద్రబాబు పాత్ర ఎక్కడ లేకపోయినా అరెస్టు చేశారన్నారు. రాజకీయ మనుగడ కోసం అక్రమ కేసులు పెట్టి చంద్రబాబును అరెస్టు చేయడం సిగ్గు చేటని అన్నా రు. అక్రమంగా అరెస్టు చేసి ఇన్ని రోజులవుతు న్నా.. ఈ ప్రభుత్వం ఇప్పటి వరకు ఒక్క ఆధారాన్ని కూడా కోర్టుకు సమర్పించలేకపోయిందని విమర్శిం చారు. ఇది చంద్రబాబును మానసిక క్షోభకు గురిచేసే ప్రయత్నం తప్ప వేరొకటి కాదని ఆరోపించారు. ఉద్దేశపూర్వకంగానే వాయిదాలు అడుగుతూ చంద్రబాబు రిమాండు కొనసాగిస్తున్నా రు. రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం అహర్ని శలు తపించిన చంద్రబాబు ఆరోగ్యం, భద్రత గురించి ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా ప్రజలు వైకాపాను బంగాళాఖాతంలో కలపడం ఖాయమ న్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పోతి నేని శ్రీనివాసరావు, దామర్ల రాజు, కంద్రు శ్రీను, గోవాడ దుర్గారావు, షేక్ రియాజ్ , భోగి వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా ఎదుగుదల ఓర్వలేకనే చంద్రబాబు అరెస్ట్



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ ఎదుగుదల చూసి ఓర్వలేకనే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్ట్ చేశారని ప్రతిపాడు నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ బూర్ల రామాంజనేయులు అన్నారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ సందర్భంగా గుంటూరు 41 డివిజన్ తారకరామనగర్ లో 'నిజం గెలిపిద్దాం - కళ్ళు తెరిపిద్దాం' కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా అధికార ప్రతిని కల్లూరి శ్రీనివాసరావు, 41 డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బుర్రి సురేష్, ఐటీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పంచుమర్తి శేషు, 46 డివిజన్ కార్పొరేటర్ నూకవరపు బాలాజీ, 42వ డివిజన్ కార్పొరేటర్ వేములపల్లి శ్రీరాం ప్రసాద్, 46 డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాయపాడు రామారావు, దావులూరి శ్రీనివాస్, హరిబాబు, అన్నలదాసు నాగరాజు, అరికల సాయిబాబు, బేతం సౌరి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు